ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శనివారం 20-12-2025
పేజీలు : 06



వరంగల్ సిటీ, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):
రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మూడో రోజు శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగాపలు అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నగరంలోని బీఆర్ నగర్ లోని అంగన్వాడి కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. మట్టేవాడ పరిధిలోని చిన్న వడ్డెపల్లి చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి పాల్గొన్నారు.

# 'తూర్పు' లో మంత్రి సుడిగాలి పర్యటన

3 లో..

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- అంగన్వాడీ కేంద్రంలో, ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ
- చిన్న వడ్డేపల్లి చెరువులో చేప పిల్లలను వదిలిన మంత్రి

4 లో..



యూరియా బుకింగ్ యాప్ పై మండల స్థాయి

## సమన్వయ సమావేశాలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జాతీయ విపత్తు నిర్వహణ

## అథారిటీ మాక్ ఎక్సర్సైజ్ (డ్రిల్)

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):
జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) మార్గదర్శకాల ప్రకారం, వరదల సమయంలో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సంసిద్ధత, అత్యవసర ప్రతిస్పందన సామర్థ్యాలను అంచనా వేసేందుకు హనుమకొండ జిల్లా స్థాయిలో మాక్ ఎక్సర్సైజ్ (డ్రిల్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌ను హనుమకొండ మండలంలోని సమ్మయ్యనగర్ ప్రాంతంలో డిసెంబర్ 22, 2025 తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు.

మిగతా 4లో...

మేడారం దేవాలయ గద్దెల అభివృద్ధి

## పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- గద్దెల పునరుద్ధన లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



ఏటూర్ నాగారం
డిసెంబర్ 19 ప్రజా జ్యోతి :
మేడారం దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,గద్దెల పునరుద్ధన లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

మిగతా 2లో...

# ‘తూర్పు’ లో మంత్రి సుడిగాలి పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- అంగన్వాడీ కేంద్రంలో, ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ
- చిన్న వడ్డేపల్లి చెరువులో చేప పిల్లలను వదిలిన మంత్రి





**వరంగల్ సిటీ, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):** రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మూడో రోజు శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగాపలుఅభివృద్ధిపనులకుశంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. నగరంలోని బీఆర్ నగర్ లోని అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మట్టేవాడ పరిధిలోని చిన్న వడ్డేపల్లి చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు రకాల 60 వేల చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. మట్టేవాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని చిన్న వడ్డేపల్లిలో ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కార్మికులకు స్వయం ఉపాధి లభిస్తుందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. చిన్న వడ్డేపల్లి చెరువులో 80 నుంచి 100 మిల్లీ మీటర్ల పరిమాణం గల చేపలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ చేపలు ఎలాంటి ఖర్చు లేకుండా ప్రకృతి ప్రసాదించిన నాచును ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయన్నారు. వాటి పరిమాణం పెరిగే కొద్ది మత్స్యకారులు మార్కెట్ ద్వారా అధిక లాభాలతో వారి జీవన ఉపాధి మెరుగు పరుచుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా వారి కుటుంబాలను ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీవో సుమ, ఫిషరీస్ ఏడి శ్రీపతి, తాహసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత కార్పొరేటర్, మచ్చ పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. బల్దియా పరిధి 18 వ డివిజన్ లో జనరల్ ఫండ్ నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి మంత్రి సురేఖ శంకుస్థాపన చేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 28 డివిజన్ ఎన్టీఆర్ నగర్, బేతార్ నగర్ లో మొంథా తుఫాన్ బాధితులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి రూ.15 వేల ఆర్థిక సహాయం, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ మొంథా తుఫాతో నష్టపోయిన వరంగల్ నగరంలోని లోతట్టు ప్రాంతాల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించేందుకు ఒక్కో కుటుంబానికి రూ.15 వేల నగదుతో పాటు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 1,620 హౌసెస్ కి 293.40 క్వింటళ్ల సన్న బియ్యాన్ని పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ కార్పొరేటర్లు చింతాకుల అనిల్, పల్లం పద్మ రవి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# భారతీయ జనతా పార్టీకి నియోజకవర్గంలో గణనీయంగా పెరిగిన ఓటు షేర్ : రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):** నర్సంపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరుపున నర్సంపేట నియోజకవర్గంలో 72 గ్రామపంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులుగా సుమారు 350 మంది వార్డు మెంబర్లుగా పోటీ చేయడం జరిగింది. అందులో ఒక సర్పంచ్ అలాగే 26 మంది వార్డ్ మెంబర్లుగా గెలవడం జరిగింది అని తెలియచేశారు. అలాగే 6 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు రెండోవ స్థానంలో ఉండడం జరిగింది. మునుపెన్నడు లేని విధంగా ఈసారి భారతీయ జనతా పార్టీకి నర్సంపేట నియోజకవర్గంలో ఓటు షేర్ గణనీయంగా పెరగడం జరిగింది. అలాగే జనతా పార్టీ మీద నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలియచేశారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ప్రజల ప్రక్షానా నిలబడి ప్రజా సమస్యలపై పోరాడి ప్రజల సమస్యలను నెరవేర్చే విధంగా పనిచేస్తామని తెలియజేశారు. అలాగే రానున్న పరిషత్ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధికంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం భారతీయ జనతా తరఫున గెలిచిన సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, నర్సంపేట నియోజకవర్గ నాయకులు, నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, అన్ని మండలాల నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, యువ మోర్చా నాయకులు, భారతీయ జనతా పార్టీ తరపున నర్సంపేట నియోజకవర్గంలో పోటీ చేసిన సర్పంచ్ వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు

- ట్రాఫిక్ సిఐ కోడూరి సుజాత
- నగరంలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**వరంగల్ సిటీ, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):** వరంగల్ ట్రాఫిక్ పోలీసులు నగరంలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నారు. శుక్రవారం వరంగల్ నర్సంపేట రోడ్డులోని రామ్ కి గేటు ముందు వరంగల్ ట్రాఫిక్ సీఐ కే. సుజాత ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు చెందిన అంబులెన్స్ డ్రైవర్ భాస్కర్ మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. వాహన నంబర్ టి ఎస్ 05 యు ఏ 6305 గల అంబులెన్స్‌ను తనిఖీ చేయగా డ్రైవర్‌కు సంబంధించిన బ్రెత్ అనలైజర్ టెస్టులో 226 రీడింగ్ నమోదు అయింది. అత్యవసర వైద్య సేవలకు ఉపయోగించే అంబులెన్స్‌ను డ్రైవర్ మద్యం సేవించి నడపడం తీవ్ర నిర్లక్ష్యమని భావించిన పోలీసులు వెంటనే వాహనాన్ని నిలిపివేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. ఇలాంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఎలాంటి ఉపేక్ష లేదని,చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ కే. సుజాత ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సనాతన హిందూ సమితి వారి చేయూత





**వరంగల్ సిటీ, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):** సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు ఆపదలో ఉన్న రెండు కుటుంబాలకు బాసటగా నిలిచారు. ఏ ఆధారం లేక ఆరోగ్య సమస్యలు మరియు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నర్సంపేట మండలం మల్లంపేట గ్రామానికి చెందిన వృద్ధులు కందికొండ పద్మ మరియు మాదన్నపేట గ్రామానికి చెందిన అబ్బరవేని కొమురయ్య కు రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు. ఆదరణ లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వృద్ధులకు నిత్యావసరాలు అందించి సహాయం చేసిన సనాతన హిందూ సేవా సమితి బాధ్యులను గ్రామస్తులు అభినందించారు. ఇది సమితి యొక్క 141వ సేవా కార్యక్రమం అని గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్ తెలిపారు. కార్యక్రమంలో నగేష్ తో పాటు అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు గంగిడి ధర్మారెడ్డి, పేర్న భరత్, బండి రమేష్, పల్లె స్వాతి పాల్గొన్నారు.

# రిలయన్స్ స్మార్ట్ పై కేసు నమోదు

- ఎం ఆర్ పి కంటే ఎక్కువ ధరకు వస్తువుల అమ్మకం



**వరంగల్ సిటీ, డిసెంబర్19(ప్రజాజ్యోతి):** వరంగల్ హెడ్ పోస్టాఫీసు ప్రాంతంలో గల రిలయన్స్ స్మార్ట్ సూపర్ మార్కెట్ స్టోర్ పై కేసు నమోదు చేసినట్లు జిల్లా లీగల్ మెట్రోలాజికల్ ఇన్స్పెక్టర్ మనోహర్ తెలిపారు. శుక్రవారం స్టోర్ లో తనిఖీ చేసిన సందర్భంగా ఇన్స్పెక్టర్ మనోహర్ మాట్లాడుతూ జడల శ్యామ్ అనే వినియోగదారుడు రిలయన్స్ స్మార్ట్ లో పాండ్స్ కు చెందిన మాయిశ్చరైజింగ్ క్రీం ను కొనుగోలు చేయగా, అట్టి ప్యాక్ పై ఎం.ఆర్.పి రూ.131 అని ఉండగా కస్టమర్ నుండి రూ.141 వసూలు చేసిన నేపథ్యంలో కస్టమర్ డబ్బులు చెల్లించిన రసీదుతో తమకు ఫిర్యాదు చేశారని, ఈ నేపథ్యంలో తాము రిలయన్స్ స్మార్ట్ లో తనిఖీలు చేసి రసీద్ చేసుకున్న (రెండవ బిల్లు) రసీదును పరిశీలించి వాస్తవ నిర్ధారణ జరిపి ఎం ఆర్ పి ధర కంటే ఎక్కువ ధరకు అమ్మినట్లు స్పష్టం ఐన తరుణంలో లీగల్ మెట్రలజీ ప్యాకేజ్ కమోడిటీ రూల్స్ ,2011 ప్రకారం రిలయన్స్ స్మార్ట్ పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఏ దుకాణ సముదాయంలో అయినా ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు వస్తువులను విక్రయించరాదని అలా చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పని హక్కులను హరించే బిల్లును వెంటనే రద్దు చేయాలి

**- డిబిఎఫ్ ఆధ్వర్యంలో బిల్లు ప్రతుల దగ్ధం**

**హసన్‌పర్తి,డిసెంబర్-19(ప్రజాజ్యోతి):** కూలీల పని హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వ తాజా బిల్లును వెంటనే రద్దు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ నాయకులు డిమాండ్ చేశారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లో శుక్రవారం డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ దశాబ్దాల ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి కొత్తగా తీసుకొచ్చిన బిల్లు కోట్లాది శ్రమజీవుల హక్కులను హరించడమేనని అన్నారు. ఇది నేరుగా రాజ్యాంగంపై చేసిన ఏకపక్ష దాడిగా అభివర్ణించారు. కూలీలతో, కార్మిక సంఘాలతో, ప్రజా సంఘాలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఈ బిల్లును తీసుకురావడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. ఉపాధిని హక్కుగా కాకుండా కేంద్ర ప్రభుత్వ దయపై ఆధారపడే పథకంగా మార్చే ప్రయత్నమని ఆరోపించారు. నిధుల కేటాయింపులో కేంద్రానికి అపరిమిత అధికారాలు కల్పించడం వల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం పెరుగుతుందని, దీని ప్రభావం పేద కార్మికులపై తీవ్రంగా పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామసభల ఆధారంగా రూపొందాల్సిన పనుల ప్రణాళికలను కేంద్ర నియంత్రణలోకి తీసుకురావడం ద్వారా స్థానిక స్వయంపాలన వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. సాంకేతిక నిఘా పేరుతో



కూలీలను పనికి దూరం చేసే పరిస్థితులు ఏర్పడతాయని, ముఖ్యంగా మహిళా కార్మికులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. వ్యవసాయ కాలాల్లో పనులు నిలిపివేయడం వల్ల కూలీల జీవనోపాధి దెబ్బతింటుందని తెలిపారు. ఈ బిల్లు సంస్కరణ కాదని, కార్మికులు సాధించుకున్న హక్కులపై తిరోగమనమని స్పష్టం చేశారు. కూలీల అనుమతి లేకుండా ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇండ్లలో చోరీలు

**నిందితుడి అరెస్టు**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి):** కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇండ్లలో చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని కెయూసి, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ.5 లక్షల విలువైన 40 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.40 వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లా రేచిని గ్రామానికి చెందిన సబ్బాని రంజిత్ (24) గతంలోనూ చోరీ కేసులో జైలు శిక్ష అనుభవించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 12న వెంకటేశ్వర కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ చేసినట్లు విచారణలో అంగీకరించాడు. ఈ కేసును వేగంగా ఛేదించిన సీసీఎస్, కెయూసి పోలీస్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ అభినందించారు. తప్పుడు ఫిర్యాదులు ఇస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని డీసీపీ హెచ్చరించారు.

# జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ మాక్ ఎక్సర్సైజ్ (డ్రిల్)

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):** జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) మార్గదర్శకాల ప్రకారం, వరదల సమయంలో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సంసిద్ధత, అత్యవసర ప్రతిస్పందన సామర్థ్యాలను అంచనా వేసేందుకు హనుమకొండ జిల్లా స్థాయిలో మాక్ ఎక్సర్సైజ్ (డ్రిల్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌ను హనుమకొండ మండలంలోని సమ్మయ్యనగర్ ప్రాంతంలో డిసెంబర్ 22, 2025 తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. వరదల సమయంలో ఎదురయ్యే పరిస్థితులను కృత్రిమంగా సృష్టించి, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, వైద్య, విద్యుత్, మున్సిపల్ తదితర శాఖల సమిష్టి ప్రతిస్పందనను ఈ కార్యక్రమం ద్వారా పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. వరదల హెచ్చరికలు జారీ అయిన వెంటనే చేపట్టాల్సిన సహాయక చర్యలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, అత్యవసర వైద్య సేవలు, సహాయ శిబిరాల ఏర్పాటు వంటి అంశాలపై



సంబంధిత అధికారులకు స్పష్టమైన అవగాహన కల్పించడమే ఈ మాక్ ఎక్సర్సైజ్ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని, స్థానిక ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్నేహ శబరీష్ స్పష్టం చేశారు.

# మంత్రి సురేఖను కలిసిన రేషన్ డీలర్లు

**వరంగల్ సిటీ, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శుక్రవారం వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గజ్జ గోవర్ధన్ ఆధ్వర్యంలో



స్థానిక ఎన్టీఆర్ నగర్లో కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రికి పూల బోకే ఇచ్చి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని మంత్రిని వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గజ్జ గోవర్ధన్ కోరారు. దీనికి మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కుసుమ రాజేందర్, షబ్బీర్, కాసర్ల చంద్రమౌళి, గన్ను పూర్ణచందర్, మాడిశెట్టి చందు కొమురయ్య, అప్పరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ పై మండల స్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామజిల్లాప్రతినిధి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** యూరియా బుకింగ్ యాప్ వినియోగం గురించి ప్రతి మండలంలో మండల స్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో యూరియా బుకింగ్ యాప్ పైన తీసుకోవలిసిన చర్యల గురించి సంబంధిత అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయి సమావేశాలకు తహసీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి తప్పనిసరిగా హాజరై సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి యూరియా విక్రయ కేంద్రానికి ఒక వ్యవసాయ శాఖ అధికారిని ట్యాగ్ చేయాలని, యాప్ ప్రారంభ దశలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, రైతుల సందేహాలు డీలర్ల ఇబ్బందులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏఈఓ లకు ప్రత్యేకంగా ఆదేశిస్తూ గ్రామ స్థాయిలో రైతులకు యూరియా బుకింగ్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలని రైతులు యాప్‌ను పూర్తిగా అలవాటు చేసుకునే వరకు నిరంతరం మార్గనిర్దేశం చేయాలన్నారు. ఈ



యూరియా బుకింగ్ యాప్ అమలుతో యూరియా పంపిణీలో పారదర్శకత పెరిగి, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని, రైతులకు సమయానికి యూరియా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈజీఎస్ ద్వారా చెల్లింపులకు సంబంధించి గ్రౌండింగ్ అయిన అన్ని ఇందిరమ్మ ఇళ్లకు (బేస్మెంట్ స్థాయిలో 40 రోజులు మరియు రూఫ్ లెవెల్ స్థాయిలో 50 రోజులు) ఈజీఎస్ చెల్లింపుల కోసం మంజూరు పొందాలని పరిపాలన అనుమతులు తీసుకున్న తర్వాత వాటికి మస్టర్లు రూపొందించి 90 రోజుల కు గాను ఈజీఎస్ చెల్లింపులు ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలన్నారు. ప్రారంభం కాని ఇందిరమ్మ ఇళ్లను మళ్లీ పరిశీలించాలన్నారు. అర్హత గల ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు వెంటనే ఇసుక కూపన్లు జారీ చేయాలన్నారు. ఈ గూగుల్ మీటింగ్ లోఅదనపు కలెక్టర్ లు ఆర్డిఓ లు, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, డీఏఓ, పిడి హౌసింగ్,మండల స్పెషల్ ఆఫీసర్స్, ఎంఏఓ లు పాల్గొన్నారు.

# ఈ నెల 21న పెన్షనర్స్ డే, పరపతి సంఘం వార్షికోత్సవం

**వరంగల్ సిటీ, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో ఈ నెల 21వ తేదీ ఆదివారం ఉదయం పెన్షనర్స్ డే మరియు పరపతి సంఘం వార్షికోత్సవము నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాకాల చంద్రశేఖర రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమం



సందర్భంగా సభ్యులకు అజారా హాస్పటల్ వారిచే ఉచిత డెంటల్ మరియు బిపి, షుగర్ మొదలగు పరీక్షలు జరుపబడునని తెలిపారు. పెన్షనర్స్ డే కు ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా పెన్షనర్స్ అధ్యక్షులు శ్రీపాద సోమయ్య, సెక్రెటరీ బి సురేష్, సిటీ యూనిట్ అధ్యక్షులు నిజాముద్దీన్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ యొక్క పరపతి సంఘం ఎన్నికలు రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించబడునని, ఎన్నికల అనంతరం సభ్యులకు మధ్యాహ్న భోజన సౌకర్యం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కావున ఇట్టి ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ని స్థానిక ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా సంఘం సెక్రెటరీ ఎలుగు దుర్గేష్, ట్రెజరర్ జక్కం దామోదర్ లు తెలిపారు.

## కోత, కుట్లు లేకుండా కు.ని ఆపరేషన్

**- డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డా. ప్రకాష్**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డీఎం అండ్ హెచ్ఓ డా. బి సాంబశివరావు ఆదేశాలతో జిల్లాలోని నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఇట్టి శస్త్ర చికిత్సకు 11 మంది పేరు నమోదు చేసుకోగా డాక్టర్ కృష్ణారావు ఆధ్వర్యంలో విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ఎన్.ఎస్.వి క్యాంపు నిర్వహించడం జరిగినది. ఇందులో పురుషులకు చేసే వేసేక్టమీ ఆపరేషన్ సాధారణమైనది. ఎలాంటి కోత కుట్లు లేని రెండు నిమిషాలలో నిర్వహించే ఆపరేషన్. ఇది చేసుకోవడం వలన పురుషులలో ఎలాంటి వైకల్యము రాదని వాళ్లు సాధారణమైన జీవితము గడపవచ్చు అని పురుషునిగా కుటుంబ బాధ్యత నిర్వహించవచ్చునని తెలిపినారు. గతంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆపరేషన్ చేయించుకొని సాధారణమైన జీవితం గడుపుతున్నారని, ఎలాంటి సమస్యలు రాలేదని తెలిపినారు. పురుషులు ముందుకు వచ్చి వేసేక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, మాత శిశు సంరక్షణ కార్యక్రమం అధికారి డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ రహేలా తస్వీర్, డాక్టర్ సుమన్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య విద్యా బోధకురాలు వసంత, పీహెచ్ఎన్ వరమ్మ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఒకే రోజు రెండు ఇండ్లలో చోరి

**జమ్మికుంట, డిసెంబర్19 ( ప్రజాజ్యోతి ):** సర్పంచ్ ఎన్నికలకు సొంత ఊరు వెళ్లి వచ్చే సారికి ఇంట్లో దొంగలు చోరి జరిగిన ఘటన జమ్మికుంట లో చోటుచేసుకుంది. పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ వివరాల ప్రకారం.. కొత్తపల్లి కి చెందిన కారుకుడి దేవేందర్ కుటుంబం తో సర్పంచ్ ఎన్నికలకు స్వగ్రామం కు డిసెంబర్11న వెళ్లారు. ఈ రోజు ఇంటికి రాగ తాళం పగల గొట్టి బీరువా లో తులం బంగారం, 10 తులాల వెండి పట్టీలు, 30 వేల నగదు పోయిందన్నారు. పక్కన ఉన్న మాట్ల రవీందర్ ఇంట్లో 12 గ్రా. బంగారం 9 వేల నగదు పోయిందని పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గొల్ల పెల్లిలో విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**ఎల్లారెడ్డిపేట మండలం డిసెంబర్ 19( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి లో శుక్రవారం రోజు జై విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది .సంఘ అధ్యక్షుడుగా మారేపు వేణుచారి, ఉపాధ్యక్షుడిగా మారెపు కిరణ్ చారి ,కోశాధికారిగా నాలపల్లి శివరామకృష్ణ చారి, సలహాదారులుగా నేలపెల్లి నరేష్ చారి ,రాజుచారి ,విశ్వనాథ బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 21న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

**హుజురాబాద్, డిసెంబర్ 19, ప్రజా జ్యోతి :** ఈ నెల 21పట్టణంలోని హైస్కూల్ మైదానంలో సీనియర్ మెన్ మాడ్రన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులు ఎరబెల్లి సంపత్‌రావు తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు అధార్ కార్డు తీసుకొని వచ్చి ఎంపిక పోటీలలో పాల్గొనాలని తెలిపారు. 85 కిలోల బరువు కంటే ఎక్కువ ఉన్న వారు ఈ పోటీలకు అనర్హులని ఆయన తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో ఎంపికైన వారు ఈ నెల 26న ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పాల్గొంటారని తెలిపారు.

# సిల్వర్ క్రౌన్ హై స్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**- ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):** నగరంలోని 43వ డివిజన్ పరిధి రంగశాయిపేట బెస్తం చెరువు ప్రాంతంలోని సిల్వర్ క్రౌన్ హై స్కూల్లో శుక్రవారం ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. ఫుడ్ ఫెస్టివల్‌లో తెలుగు సంప్రదాయ వంటకాలతో పాటు ఉత్తర భారతీయ, దక్షిణ భారతీయ, చైనీస్ ఫుడ్ స్టాల్స్ ఆకట్టుకున్నాయి. పులిహోర, బొబ్బట్లు, దోసెలు, పూరీలు, పానీపూరీ, నూడిల్స్, స్వీట్స్, బిర్యానీ వంటి అనేక రుచికరమైన పదార్థాలు సందర్శకులను ఆకర్షించాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీబా రాణి అనిల్, 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ లు హాజరై ఫుడ్ స్టాళ్లను సందర్శించి విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పంటకాలను రుచి చూశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథి కేఆర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి కార్యక్రమాలు జీవితానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు కష్టపడే స్వభావం, సమయపాలన, టీం స్పిరిట్ అలవర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ కూచన కవిత మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సహకారం, వ్యాపార నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ వడ్డిచెర్ల ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ఫుడ్ ఫెస్టివల్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, బాధ్యతా భావం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. చదువుతో పాటు నైపుణ్యాల అభివృద్ధిపై విద్యార్థులు దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ విద్యార్థులకు వినోదంతో పాటు మంచి నేర్చుకునే అనుభవంగా నిలిచిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 19:** ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం బొగ్గు గని ప్రాజెక్టు పై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్ , బుధవారం పేట రామాయపల్లి, కమాన్పూర్ మండలంలోని జూలపల్లి ములకలపల్లి వకీల్ పల్లి గ్రామాల సమీపంలో 4326 హెక్టార్ల విస్తీర్ణంలో 21 మిలియన్ టన్నుల ఓపెన్ కాస్ట్ బొగ్గు మైనింగ్ కొరకు రూపొందించిన డిపిఆర్ పై ప్రజాభిప్రాయ సేకరణ స్వీకరిస్తున్నామని అన్నారు. రాబోయే 40 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తికి ఇబ్బందులు కలగకుండా, రామగుండంలో నూతనంగా ఏర్పాటు అయ్యే తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేసేందుకు ఉపయోగపడేలా ఈ ఓపెన్ కాస్ట్ మైనింగ్ పనిచేస్తుందని అన్నారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పై ప్రజలు, వివిధ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అందించిన అభ్యంతరాలు సూచనలు సలహాలను నమోదు చేసి పర్యావరణ మంత్రిత్వ శాఖ న్యూ డిల్లీ కి నివేదిక అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. సురేష్ ,ఈఈ పొల్యూషన్ బోర్డు బిక్షపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క జాతర సందర్భంగా భక్తుల రద్దీకి అనుగుణంగావసతులు ఏర్పాట్లు చేయాలిఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**వేములవాడ, డిసెంబర్, 19: ప్రజాజ్యోతి :** శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు, భీమేశ్వర ఆలయంలో భక్తులకు మెరుగైన వసతుల కల్పన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఆర్ అండ్ బీ సీఈ, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో భక్తుల రద్దీ ఉంటుందని వివరించారు. దానికి అనుగుణంగా వసతులు కల్పించాలని ఆలయ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులపై ఆరా తీశారు. ఆయా పనుల్లోవేగంపెంచాలనిసూచించావీడియో కాన్ఫరెన్స్ లో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.